

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



గురువారం, 04 జూలై 2024


# అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అంటే...

# పిఠాపురం నియోజక వర్గం ప్రజలు ఉప ముఖ్యమంత్రిని చేశారు



*** పిఠాపురం ప్రజలు ఇచ్చిన గెలుపు ధైర్యం గొప్పది**
*** దేశం మొత్తం మెచ్చేలా పిఠాపురం అభివృద్ధి**
*** ఢిల్లీ స్థాయిలోనూ కూటమి పట్ల గౌరవం పెరిగింది**
*** ప్రజలంతా మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే రావాలనేలా పాలన**
*** కాస్త సమయం ఇవ్వండి.. అన్ని సమస్యలూ తీరుస్తాం**
*** గత ప్రభుత్వంలో ప్రజల వేదన పట్టించుకునేవారే లేరు**
*** వైసీపీ మాదిరి కక్ష సాధింపు చర్యలు వద్దు**
*** అధికారులతో సమన్వయంతో పని చేద్దాం**
*** కేంద్ర నిధులు తెచ్చేలా నేను, శ్రీ చంద్రబాబు బాధ్యత తీసుకుంటాం**
*** పిఠాపురం వారాహి బహిరంగసభలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: 'పిఠాపురం ప్రజలు ఇచ్చిన విజయం దేశ రాజకీయ చరిత్రను మార్చింది. చరిత్ర పుటల్లో లిఖించే విజయాన్ని జనసేనకు ఇచ్చింది. వారు అందించిన ఘన విజయం ఎన్డీయే కూటమికి బలంగా మారింది. రాష్ట్ర ప్రజలు సైతం అయిదేళ్లుగా వైసీపీ పాలన మీద కోపం, వేదన, ఉక్రోషం, ఆక్రోశం అంతా ఓటు రూపంలో చూపించారు. కూటమికి కనివినీ ఎరుగని విజయాన్ని అందించారు. నెత్తురు చిందకుండా అరాచక పాలనకు అంతం పలికారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడారు. పెద్ద బాధ్యతను మాపై పెట్టారు. దాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వ పాలన ఉంటుంది. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే రావాలనేలా ప్రజల మెప్పుపొందుతామ'ని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు అన్నారు. డొక్కా సీతమ్మ తల్లి స్ఫూర్తితో ఆపదలో ఉన్నవారిని ఆదుకునే వ్యక్తిగా నిలబడతానని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, అభ్యున్నతి కోసమే నిరంతరం సేవకుడిలా సేవలందిస్తానని అన్నారు. బుధవారం సాయంత్రం పిఠాపురంలో జరిగిన వారాహి బహిరంగసభలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "నన్ను అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వమని చాలామంది వైసీపీ నాయకులు అన్నారు. దాన్ని నేను పెద్ద సీరియస్ గా తీసుకోలేదు కాని పిఠాపురం ప్రజలు మాత్రం సీరియస్ గా తీసుకొన్నారు. అఖండ మెజారిటీ ఇచ్చి అసెంబ్లీకి పంపారు. ఉప ముఖ్యమంత్రిని చేశారు. కూటమిని ప్రజలు ఎంత బలంగా నమ్మారంటే 164 స్థానాల్లో గెలవడం ఒక ఎత్తయితే ఎప్పుడూ ఇవ్వని మెజారిటీలను ఇచ్చారు. స్పీకర్ శ్రీ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ గారు పార్టీ పెట్టినపుడు కూడా చాలామంది గెలిచాం కాని.. ఇంత మెజారిటీలు ఎప్పుడు రాలేదని చెప్పారు. దేశాలు దాటి, రాష్ట్రాలు దాటి, జిల్లాలు దాటి మరీ వచ్చి ఓటేశారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాలనే కాంక్ష అందరిలోనూ కనిపించింది. వారు పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితిలో వమ్ము చేయకుండా పాలన సాగిస్తాం. ప్రజలకు దగ్గరగా జవాబుదారీగా పాలన అందిస్తాం.

*** గ్రామ స్వరాజ్యం కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నాను**

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి మాట నాకు ఇష్టం. గెలిచిన తర్వాత చాలామంది హోంశాఖ, ఆర్థిక శాఖ, రెవెన్యూ లాంటివి తీసుకోవాలని సూచించారు. అయితే నాకు గ్రామాలపై ఉన్న విపరీతమైన కాంక్ష, వాటి అభివృద్ధి కోసం పని చేయాలన్న తపన నన్ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను తీసుకునేలా చేసింది. చాలా కష్టమైన, క్లిష్టమైన శాఖ అయినప్పటికీ దానిలోని లోతుపాతులను తెలుసుకుంటున్నాను. అధికారులకు సైతం ఒకటే చెప్పాను. నాకు ఎలాంటి అవినీతి డబ్బు రూపాయి కూడా అవసరం లేదు. నా వైపు నుంచి ప్రత్యేక సిఫార్సులు ఉండవు. మీరు కూడా అంతే నిబద్ధతతో పని చేస్తే శాఖను అద్భుతంగా ముందుకు తీసుకెళ్లవచ్చు. కాంట్రాక్టులు, ఇతర పనులను చక్కగా నిర్వహించండి అని సూచించాను. పంచాయతీరాజ్ శాఖలోని లెక్కలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాను. నా సొంత అకౌంట్లు కూడా ఎప్పుడూ తీక్షణంగా చూడలేదు. కాని ప్రజాపాలనలో ప్రతి రూపాయికి లెక్క ప్రజలకు తెలియాలనే కోణంలోనే అన్ని అడుగుతున్నాను. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాల సొమ్ము రావడం లేదు. పంచాయతీరాజ్ అప్పుల్లో ఉంటే నా క్యాంపు కార్యాలయానికి ఫర్నిచర్ కూడా అవసరం లేదని చెప్పేశాను. మరమ్మతులు వద్దని, ఇటీవల అసెంబ్లీ సిబ్బంది వచ్చి ఎమ్మెల్యేగా జీతంగా వస్తుందని చెబితే అది వద్దన్నాను. ముందుగా పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేయాలి. దీనిపై దృష్టి పెడుతున్నాను.

*** అద్భుతాలు జరగవు... కాస్త సమయం ఇవ్వండి**

గత ప్రభుత్వంలో చాలా సమస్యలు ఎక్కడివక్కడే ఉండిపోయాయి. ప్రజల వేదన వినేవారు లేకపోయారు. ప్రభుత్వం మారితే ఒక్కసారిగా ప్రజలంతా తమ గోడు వినిపించుకోవాలని, రాత్రికి రాత్రే ఆగిపోయిన అభివృద్ధి మొత్తం జరిగిపోవాలని అనుకుంటున్నారు. అల్లావుద్దీన్ అద్భుత దీపం మాదిరి ఇవన్నీ వెంటనే జరగవు. కొంత సమయం ఇవ్వండి. కచ్చితంగా ప్రాధాన్యతలను బట్టి అన్ని సమస్యలను తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను. 9 నెలలుగా కనిపించకుండా పోయిన మైనర్ బాలికను 9 రోజుల్లోగా అచూకీ కనుగొనేలా చేశాం. ఓ తల్లి కన్నీరు తుడవగలిగాం. దీనిపై ఓ ఐజీ స్థాయి పోలీసు అధికారి చాలా హుందాగా అభినందించారు. మీ వరకు వస్తే గాని కేసులు పరిష్కారం కావడం లేదంటే కిందస్థాయిలోనే ఎక్కడో లోపం ఉండొచ్చు. దీన్ని మేం సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇలాగే అన్ని సమస్యలను ప్రాధాన్యక్రమంగా పరిష్కరించేలా చూస్తాం. మన వ్యవస్థల్లో లోపం లేదు. వాటిని నడిపించే నాయకత్వంలోనే లోపం ఉంది. వ్యవస్థలను సరిగా వాడుకుంటే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. కచ్చితంగా రాష్ట్ర ప్రజల బాగు కోసం అహర్నిశలు పని చేస్తాం.

*** అధికారం వచ్చిందని జులుం వద్దు**

ప్రజలు అధికారం ఇచ్చారు కదా అని అధికారుల మీద ఇష్టారీతిన జులుం ప్రదర్శించవద్దని మా ఎమ్మెల్యేలకు సూచించాను. ఏ మాత్రం ఫిర్యాదులు వచ్చినా పార్టీ నుంచి క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించాను. అధికారులతో గౌరవంగా పని చేయించుకుంటే వారు కూడా అంతే గౌరవం ప్రదర్శిస్తారు. హుందాగా నడుచుకోవాలని చెప్పాను. గత ప్రభుత్వం మాదిరి దౌర్జన్యాలు, దాడులు చేసే సంస్కృతి వద్దని, అది మంచిది కాదని మా వారికి గెలిచిన రోజునే చెప్పాను. నోరు మంచిదయితే ఊరు మంచిది అవుతుందంటారు. అధికారులతో తగిన విధంగా సమన్వయం చేసుకుంటే చాలా సమస్యలను సులభంగా పరిష్కారం చేయవచ్చు. ప్రజలకు దీనివల్ల మేలు జరుగుతుంది. అధికారులంటే ప్రజల్లోనూ గౌరవం పెరుగుతుంది. గత ప్రభుత్వంలో రూ.600 కోట్లు ఖర్చు చేసి రుషికొండ ప్యాలెస్ నిర్మించారు. రూ.30 లక్షలతో దానిలో బాత్ టబ్ పెట్టారు. ఆ డబ్బులతో ఎన్నో సమస్యలు తీరేవి. అలాంటి వృథా ఖర్చులు కాకుండా పక్కా ప్రణాళికతో మేం ముందుకు వెళ్తాం.



*** ఢిల్లీ స్థాయిలో గౌరవించే విజయం అందించారు**

ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందించిన గొప్ప విజయం కూటమి గౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో పెంచింది. ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్నామనగానే అక్కడి పెద్దలు సముచితంగా గౌరవిస్తున్నారు. ఇది నిజంగా సువర్ణ అవకాశం. ఈ సమయంలో ఊబిలో కూరుకుపోయిన రాష్ట్ర దశదిశా మార్చేలా పని చేస్తాం. సాధ్యమైనన్ని నిధులను కేంద్రం నుంచి తీసుకురావడానికి నేను, శ్రీ చంద్రబాబు గారు బాధ్యతగా పని చేస్తాం. నేను పదేపదే కూటమి కావాలని ఎందుకు చెప్పాను అంటే అంధకారంలోకి జారిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే నిబద్ధత కలిగిన నాయకుల సమూహం కావాలి. విశేష అనుభవం ఉన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆర్థిక అనుభవమే పింఛన్లను ఒకటో తేదీన పంపిణీ చేసేందుకు ఉపయోగపడింది. నేను బలంగా పోరాడగలను. తప్పు జరిగితే గొంతెత్తగలను. ఇలాంటి నాయకుల సమూహం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పురోగమనానికి దోహదం చేస్తుంది. వైసీపీ నాయకులు వాలంటీర్లు లేకుండా పింఛన్ల పంపిణీ అసాధ్యం అన్నారు. కాని వాలంటీర్లను ఉపయోగించకుండానే పింఛన్లను సకాలంలో అందించగలిగాం.

**కొనసాగింపు 4వ పేజీలో...**

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 04 జూలై 2024




## ఉప్పాడ సముద్రపు కోత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి



*** సమస్యకు శాస్త్రీయ పరిష్కారం వెతకండి**

*** ఉప్పాడ తీర ప్రాంతాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్**

*** మారిటైం బోర్డు, కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులతో కలసి తీర ప్రాంతంలో పర్యటన**

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవెర్చే పనిని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మొదలుపెట్టారు. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడే క్రమంలో కార్యచరణకు దిగారు. బుధవారం ఉప్పాడ తీరంతో సముద్రపు కోతకు గురయిన ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ మారీ టైమ్ బోర్డు, కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వ శాఖ(ఎర్త్ సైన్స్ మినిస్ట్రి) అధికారులు, రెవెన్యూ అధికారులతో చర్చించారు. సముద్రపు కోతకు గల కారణాలు, నివారణోపాయాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా చేయాల్సిన మార్గాలు అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, దీనిపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించి పనులు మొదలు పెడదామని చెప్పారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

ఉప్పాడ గ్రామ తీర ప్రాంతంలో మొత్తం 84 ఎకరాల విస్తీర్ణంతో భూమి సముద్రంలో కలిసిపోయిందని జిల్లా సర్వేయర్ శ్రీ లక్ష్మీ నారాయణ తెలిపారు. 60 ఎకరాలు కోతకు గురయ్యాక సర్వే ప్రారంభించినట్టు, సర్వే ప్రారంభించిన తర్వాత మరో 20 ఎకరాలు సముద్రంలోకి వెళ్లిపోయిన విషయాన్ని వివరించారు. మొత్తం యు.కొత్తపల్లి మండల పరిధిలోని 8 తీర ప్రాంత గ్రామాల్లో 1360 ఎకరాలు కోతకు గురైన విషయాన్ని తెలుసుకుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెన్నె నుంచి ఉప్పాడ తీర ప్రాంత కోతపై పరిశోధన జరిపేందుకు వచ్చిన కేంద్ర ఖగోళశాస్త్ర మంత్రిత్వశాఖ అధికారులు, మారిటైం బోర్డు అధికారులను సముద్రపు కోతపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలి, ఎంపీ శ్రీ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ వర్మ, జనసేన సమన్వయకర్త శ్రీ మరెడ్డి శ్రీనివాస్, బీజేపీ ఇంచార్జ్ శ్రీ కృష్ణంరాజు, జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

*** పూల వర్షంతో స్వాగతించిన ఉప్పాడ ప్రజలు**

ఉప్పాడ తీర ప్రాంత కోత సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారులతో కలసి అధ్యయనానికి వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఉప్పాడ గ్రామ ప్రజలు, తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మత్స్యకార మహిళలు పూల వర్షం కురిపించి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.









## శ్రీమతి గోవిందమ్మ తెగువ వీర మహిళలకు స్ఫూర్తి



*** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు**

శతఘ్ని న్యూస్: గోవిందమ్మమ ఈ పేరు చాలా మంది జన సైనికులు, వీర మహిళల నోట్లో చాలాకాలం మారుమోగింది. ముఖ్యంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు పలు సందర్భాల్లో శ్రీమతి గోవిందమ్మ పేరును ప్రస్తావించారు. 2022 అక్టోబర్ 15న విశాఖపట్నం నోవాటెల్ హోటలో అప్పటి దుర్మార్గపు ప్రభుత్వం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కట్టడి చేసేందుకు ప్రయత్నించిన రోజు. ఆ రోజు ఇప్పటికీ ప్రతీ కార్యకర్త మదిలో మెదులుతూనే ఉంటుంది. దాదాపుగా 48 గంటలపాటు వేలాది మంది కార్యకర్తలు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా విశాఖ తీర ప్రాంతంలో నిరీక్షించారు. అప్పటి దుర్మార్గపు అధికార పార్టీ హుకుంతో అనేక మంది కార్యకర్తలపై దాడి చేస్తూ, బెదిరింపులకు గురి చేస్తున్నా బెదరకుండా నిలబడిన సందర్భం. పార్టీ నాయకులను, కార్యకర్తలను, సిబ్బందిని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బంధించిన తరుణం. జనసేన పార్టీ విజయానికి బీజం పడిన రోజు అది. ఆ రోజు గోవిందమ్మ తన చంటి బిడ్డను ఒడిలో ఉంచుకొని జనసేన జెండా పట్టుకొని బీచ్ లో కూర్చుని ఉండిపోయింది.

*** గోవిందమ్మకు శ్రీ నాగబాబు గారు ప్రత్యేక సత్కారం**

అక్టోబర్ 15, 2022 విశాఖపట్నం నోవాటెల్ హోటల్ నందు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కట్టడి చేసేందుకు ప్రయత్నించిన సందర్భంలో గంటల పాటు విశాఖ తీరప్రాంతంలో నిశ్శబ్ద నిరసన చేసిన వీర మహిళ శ్రీమతి నులక గోవిందమ్మను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు మంగళవారం ప్రత్యేకంగా సత్కరించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి ఆ రోజు శ్రీమతి గోవిందమ్మ భర్త శ్రీ నులక విజయ్ కుమార్, కుమార్తె వరలక్ష్మితో కలిసి నిరసన తెలిపిన విధానాన్ని కొనియాడారు. గోవిందమ్మ తెగువ అనేక మంది వీర మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పట్టుదల, కార్యకర్తల కృషి జనసేన పార్టీ విజయానికి, 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడానికి దోహదపడ్డాయని అన్నారు. జనసేన పార్టీ విజయం కోసం, పార్టీ బలోపేతం కోసం పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు వెల్లడించారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 04 జూలై 2024






## ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ...
## ప్రతి సమస్యను ఆసాంతం వింటూ...

*** పిఠాపురంలో క్షేత్ర స్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్**

*** ప్రతి గ్రామంలో పర్యటిస్తా.. ప్రతి సమస్య పరిష్కరిస్తానని హామీ**

శతఘ్ని న్యూస్: ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన సొంత నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటనలకు బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రత్యక్షంగా నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉప్పాడ తీర ప్రాంత సమస్యను తెలుసుకునేందుకు అధికారులతో కలిసి వెళ్తూ మార్గమధ్యంలో గ్రామ గ్రామాన ప్రజలతో మమేకం అయ్యారు. వారు చెప్పిన సమస్యలు విన్నారు. వినతులు స్వీకరించారు. త్వరలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిన్న మొన్నటి వరకు తనకు కేటాయించిన శాఖల పని తీరుపై ఉన్నత స్థాయి అధికారులతో వరుస సమీక్షల్లో అధ్యయనం చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు, ఇప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలన మొదలుపెట్టారు. తనకు కేటాయించిన గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాశాఖ పరిధిలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, తాగు నీటి శుద్ధి ప్లాంటుల పని తీరుని స్వయంగా పరిశీంచారు. ఉప్పాడ తీరానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వస్తున్నారన్న వార్త తెలియడంతో పిఠాపురం ఉప్పాడ మధ్య ఆయన్ని కలిసేందుకు, తమ సమస్యలు చెప్పుకొనేందుకు ప్రజలు రహదారుల వెంట బారులు తీరారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మార్గమధ్యంలో తన కోసం వేచి ఉన్న ప్రతి ఒక్కరి దగ్గర వాహనాన్ని ఆపి వారి వద్దకు వెళ్లి మరీ పలకరించారు. ప్రజలు తమ గ్రామాల్లో సమస్యలు చెప్పుకోగా వాటిని ఆసాంతం విని, వాటి పరిష్కారానికి భరోసా ఇచ్చారు. త్వరలో పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిఠాపురం, నవకంద్రవాడ, వాకతిప్ప, యు.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

శాసనసభ్యుడిగా గెలిచిన శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అభినందించేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలిపారు. వాకతిప్ప ఎస్సీ కాలనీ వాసులు తమ కాలనీ సందర్శించాలని కోరగా కాలనీలోనికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ కాలనీకి తాగునీటి సమస్య ఉందని, నీరు కొనుక్కుని తాగాల్సి వస్తుందని అక్కడ నివసిస్తున్న ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఎదుట వాపోయారు.


*** నాగులాపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పరిశీలన**

ఇక తన పరిధిలోని శాఖల క్షేత్ర స్థాయి పనితీరుపై అధ్యయనంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గం, నాగులాపల్లి వద్ద సూరప్ప చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరిశీలించారు. 100 శాతం ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యం దిశగా కార్యచరణలో భాగంగా ఆ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. నాబార్డు నిధులతో 22 ఎకరాల్లో ఉన్న ఈ ట్యాంకు, తాగునీటి శుద్ధి ప్లాంటు ద్వారా యు.కొత్తపల్లి మండల పరిధిలోని 54 గ్రామాలకు శుద్ధి చేసిన నీరు అందిస్తున్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, తాగు నీటిని శుభ్రపరిచే విధానం, శుద్ధి చేసిన నీటిని నిల్వ ఉంచే ట్యాంకు, నీటి స్వచ్ఛత పరీక్షలు జరిపే పరిశోధనా కేంద్రాలను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంఛార్జ్ ఎస్.ఈ. శ్రీ ఎన్.వి.వి. సత్యనారాయణ ట్యాంకు విస్తరణ అవసరాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తెలిపారు. పెరిగిన నీటి అవసరాలకు తగ్గట్టు ట్యాంకు విస్తరణకు రూ. 12 కోట్ల మేర నిధులు అవసరం అవుతాయని, సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. జల్ జీవన్ మిషన్ నిధుల గురించి ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆరా తీశారు. కొండెవరం గ్రామ పరిసరాల్లో ఓ బాలుడు జనసేన జెండా ఊపుతూ అభివాదం చేస్తుంటే – కాన్వాయ్ నిలిపి ఆ బాలుడిని పలకరించారు. కాన్వాయ్ నిలిపి చిన్నారిని పలకరించడం గ్రామస్తులను అబ్బురపరచింది.











## శ్రీ హరిప్రసాద్ కి అభినందనలు



శతఘ్ని న్యూస్: సీనియర్ జర్నలిస్ట్, జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలు అందిస్తున్న శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ప్రత్యేక అభినందనలు. ఎమ్మెల్యేల కోటాలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థిగా హరిప్రసాద్ గారికి అవకాశం కల్పించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, శ్రీ చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదములు. హరిప్రసాద్ గారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల పార్టీలోని ప్రతీ ఒక్కరూ మనస్ఫూర్తిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. హరిప్రసాద్ గారు కౌన్సిల్లో జరిగే చర్చల్లో ప్రజల పక్షాన బలమైన గొంతుకగా నిలబడతారని ఆశిస్తున్నాను.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 04 జూలై 2024




# తొమ్మిది నెలల క్రితం యువతి మిస్సింగ్ కేసును చేధించిన పోలీసులు

★ **ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో కదిలిన యంత్రాంగం**

★ **భీమవరానికి చెందిన దంపతులు తమ కుమార్తె అదృశ్యంపై శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఫిర్యాదు చేసిన వెంటనే ప్రత్యేక దృష్టి**



శతఘ్ని న్యూస్: మనసు ఉంటే మార్గం ఉంటుందంటారు... చేయాలన్న తపన ఉంటే చేవ కలిగిన వారికి కొదవ లేదంటారు పెద్దలు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని ప్రతిపక్ష హోదాలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎంత గొంతు చించుకున్నా ప్రభుత్వంలో చలనం రాలేదు. కనీసం ఒక ప్రెస్ మీట్, సమీక్ష చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఓ తల్లి తమ కుమార్తె మిస్సయ్యిందంటూ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మొరపెట్టుకున్న తరవాత... ఆయన సూచనలతో పోలీసు యంత్రాంగం కదిలింది. ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి నిలిపి ఆ యువతి ఆచూకిని జమ్మూలో పోలీసులు కనిపెట్టారు. దీంతో ప్రత్యేక పోలీసు బృందం జమ్ము వెళ్లి యువతిని రాష్ట్రానికి తీసుకురావడంతో కథ సుఖాంతం అయ్యింది.

భీమవరానికి చెందిన దంపతులు తమ కుమార్తె 9 నెలల క్రితం అదృశ్యం అయ్యిందని, దీనికి సంబంధించి యువతి కనిపించకుండా పోయిన ప్రాంతం విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉండడంతో మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశామని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ, మీరే చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందచేశారు. తమ కూతురు ఎక్కడ ఉందో తెలుసుకోవాలంటూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఎదుట గుండెలవిసేలా విలపించారు. ఆ తల్లి రోదనలు విని చలించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు తక్షణం ఆ తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన మాచవరం సీఐతోనూ, విజయవాడ పోలీస్ కమిషనర్ తోనూ ఫోనులో మాట్లాడారు. కేసుపై ప్రత్యేకంగా దృష్టి నిలపాలని ఆదేశించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టంగా చెప్పారు. పోలీసులు అంతే వేగంగా కదిలారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి బాలిక ఆచూకి కనుగొన్నారు. వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన గాలింపు ఫలించి జమ్మూలో ఆ బాలిక ఉన్నట్టు తెలుసుకున్నారు. ఆచూకీ కనుగొనేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం బాలికను తీసుకువస్తున్న విషయాన్ని విజయవాడ కమిషనర్ శ్రీ పీహెచ్డీ రామకృష్ణ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో అధికారులతో సమీక్షలో ఉండగా తెలిపారు. సమీక్ష మధ్యలోనే శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేకంగా పోలీసు ఉన్నతాధికారితో మాట్లాడారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. యువతి ఆచూకీ కనుగొన్న పోలీసు శాఖకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేశారు. ఆడబిడ్డల అదృశ్యంపై కేసులు నమోదైతే అశ్రద్ధ చేయవద్దని ఈ సందర్భంగా కోరారు. పోలీసు వ్యవస్థతో పని చేయించుకుంటే ఆ శాఖలో అద్భుత అధికారులు ఉన్నారని పోలీస్ శాఖ పని తీరుని కొనియాడారు.



★ **లవ్ ట్రాప్ వేసి వేధిస్తే ఫిర్యాదు చేయండి**

శ్రీ పవన్ కళ్యాణ్ గారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ యువతి అదృశ్యం కేసు ఛేదించిన పోలీసులను అభినందించారు. తమ బిడ్డ కనిపించకపోతే 24 గంటల్లోపు ఫిర్యాదు చేసి విచారణ వేగంగా మొదలుపెడితే ప్రయోజనం ఉంటుందన్నారు. యువతులను లవ్ ట్రాప్ చేసి ఈ విధమైన నేరాలు చేస్తున్నారని... అలా చేసేవారి పట్ల ఆడపిల్లలు, ఆడపిల్లల తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా ప్రేమ పేరుతో వేధిస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని సూచించారు.

## శ్రీ పురూహూతికా అమ్మవారిని దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు బుధవారం సాయంత్రం పిఠాపురం ప్రముఖ శక్తిపీఠం శ్రీ పురూహూతికా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పిఠాపురం, ఉప్పాడ బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వారాహి సభకు ముందు శ్రీ పాద గయ క్షేత్రానికి విచ్చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి దుర్గా భవాని ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మొదట విఘ్నేశ్వరుడిని, శ్రీపాద శ్రీవల్లభుడిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శక్తిస్వరూపిణి అయిన పురూహూతికా అమ్మవారికి పూజలు నిర్వహించారు. అర్చకులు అష్టోత్తర పూజానంతరం అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి ఆశీర్వచనాలు అందచేశారు.

## కొణిదల నాగబాబుని మర్యాదపూర్వంగా కలిసిన గాదె

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబుని ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మర్యాదపూర్వంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అంటే... పిఠాపురం నియోజక వర్గం ప్రజలు ఉప ముఖ్యమంత్రిని చేశారు

✻ **దేశం మెచ్చేలా పిఠాపురం నియోజక వర్గం అభివృద్ధి**

పిఠాపురం ప్రజలకు నేను సమగ్ర అభివృద్ధి అంటే ఏంటో చూపించే వారి రుణం తీర్చుకుంటాను. ఏలేరు సుద్దగడ్డ ఆధునీకరణ పనులను ఓ ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తాం. పురూహుతిక అమ్మవారి శక్తిపీఠం కేంద్రంగా పిఠాపురాన్ని టెంపుల్ టూరిజం సర్క్యూట్ గా తీర్చిదిద్దుతాం. దీనికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం ఆధారంగా పనులు చేస్తాం. అలాగే సెరికల్చర్ రైతులు కోరినట్లుగా ఆప్టిమైజింగ్ రీలింగ్ కేంద్రం, దుర్గాడకు అవసరమైన మిర్చి క్రషింగ్ యూనిట్, గొల్లప్రోలులో కోల్డ్ స్టోరేజీలను త్వరలోనే నిర్మించే బాధ్యత తీసుకుంటాను. కోటగుమ్మం జంక్షన్ రైల్వే వంతెన సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే ఉంటుంది. ఏడాది లోగా అయిపోయేలా, అవసరం అయితే ప్రధానమంత్రి గారితో కూడా దీనిపై మాట్లాడుతాను. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దేలా వెళ్లబోతున్నాం. పశువుల సంత సమస్యకు నిన్ననే తగు ఆదేశాలు ఇచ్చాను. పనులు మొదలవుతాయి. అలాగే ఉదయం ఉప్పాడ సముద్రపు కోత అంశం మీద ఉన్నతాధికారులతో చర్చించి, సమీక్షించాను. సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం చూపడమే కాదు... ఉప్పాడ నుంచి కాకినాడ వరకు బీచ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం. ఫలితంగా స్థానికంగా చాలామందికి ఉపాధి దొరుకుతుంది. కాకినాడ సెజ్ భూముల బాధితులతో త్వరలో మాట్లాడి, వారి సమస్యకు పరిష్కారంపై చర్చిస్తాను.

✻ **ఇక్కడే 3 ఎకరాలు కొన్నాను**

పిఠాపురం నా సొంత ఊరు అయిపోయింది. ఇక్కడే 3 ఎకరాల స్థలం తీసుకున్నాను. నా క్యాంపు కార్యాలయం, అలాగే పిఠాపురం ప్రజలు ఎప్పుడు వచ్చినా వారి సమస్యలు వినేందుకు తగిన సిబ్బందిని నియమిస్తున్నాను. విద్య, వైద్యం, ఉపాధి, తాగు, సాగు నీరు అనేలా అంశాలను ప్రాధాన్యం ఇస్తాం.

పార్టీ శ్రేణులకు, నాయకులకు ఒకటే చెబుతున్నాను. గెలిచామనే గర్వంతో వైసీపీ నాయకులు, కార్యకర్తల మీద దాడులు, దౌర్జన్యాలు చేస్తే ఊరుకోను. సోషల్ మీడియాలోనూ ఇష్టానుసారం పోస్టులు పెట్టొద్దు. గత ప్రభుత్వం చేసిన తప్పును మనం చేయొద్దు. కక్ష సాధింపులు అనేవి మన విధానం కాదు. గత ప్రభుత్వ తప్పిదాలను ప్రజలు గమనించారు కాబట్టే వారికి 11 సీట్లకు పరిమితం చేశారు. అంటే వారిని ప్రజలు శిక్షించారు. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు నాయకులు కూటమి ప్రభుత్వం మళ్లీ మళ్లీ రావాలి అనేలా పని చేయాలి. అధికారం లేనపుడే ప్రజా సమస్యల మీద ఎలుగెత్తి, పోలీసు కేసులకు వెరవకుండా జన సైనికులు, వీర మహిళలు చేసిన పోరాటం గొప్ప అంకం. మన పోరాటాన్ని చూసి ఇతర పార్టీల నాయకులు స్ఫూర్తి పొందారు. ఇప్పుడు కూడా ప్రజల కష్టాలను తీర్చేందుకు, వారికి ప్రభుత్వ సాయం అందేందుకు పనిచేద్దాం. ప్రజల మెప్పును శాశ్వతంగా పొందుదాం'' అన్నారు.

ఈ సభలో కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజక వర్గం తెలుగుదేశం ఇంఛార్జి శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, బీజేపీ ఇంఛార్జి శ్రీ కృష్ణంరాజు, జనసేన నాయకులు శ్రీ వేములపాటి అజయ్ కుమార్, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, శ్రీ తుమ్మల బాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 04 జూలై 2024

# ఆర్టీసీ డ్రైవర్ కొడుకును తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా చేశారు: ఎమ్మెల్యే బొలిశెట్టి








శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ఆర్టీసీలో డ్రైవర్ గా పనిచేసే ఓ ఉద్యోగి కొడుకును తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా చేసిన ఘనత నియోజకవర్గ ప్రజలకు దక్కుతుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భావోద్వేగానికి లోనయ్యారు. తాడేపల్లిగూడెంలోని మూన్ లైట్ రెస్టారెంట్లో ఆర్టీసీ ఉద్యోగ ఆత్మీయ సమావేశంలో పై విధంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి పదిమందికి సాయం చేయమని, మాటమీద నిలబడమని చెప్పారని ఆయన మాటకు కట్టుబడి ఎన్నో కష్టాలు ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి ఎదిగానంటూ తన తండ్రితో సమానమైన ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో పెద్దల మాటకు తల ఊపిన ఉద్యోగులు ప్రజల ఆస్తిని 30 ఏళ్లకు తాకట్టు పెట్టారని అది మంచి పద్ధతి కాదన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా ఉద్యోగులు తమ బాధ్యతను, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ విధానాలకు లోబడి పని చేయాలని హితవు పలికారు. చివరికి వైసీపీ ప్రభుత్వంలో యూనియన్ నాయకులు ఎవరు గెలవాలో నిర్దేశించే స్థాయికి దిగజారి పోయారన్నారు. ఆర్టీసీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంశంపై ప్రస్తావించిన ఉద్యోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించలేమని కానీ సంస్థ బలోపేతానికి, ప్రజల అభీష్టాన్ని పరిగణంలోకి నాయకులంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో సమావేశం కావాలని ఆ సమావేశానికి తన మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవివి శ్రీనివాసరాజు, సూర్యచంద్రరావు, వై సత్యనారాయణ మూర్తి, ఆర్టీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్వీఆర్ కి భారత రత్న ఆమోదయోగ్యం - ఎస్వీఆర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బొలిశెట్టి





శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, సహజనటుడు ఎస్వీ రంగారావుకు భారతరత్న ఆమోదయోగ్యమైన కోరికని దానికి తన మద్దతు ఎప్పటికీ ఉంటుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని హౌసింగ్ బోర్డు వద్ద సర్కిల్ ఎస్వీఆర్ విగ్రహం వద్ద ఎస్వీ రంగారావు జయంతి వేడుకలు ఎస్వీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముందుగా ఎస్వీఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహానటుడు ఎస్ వి రంగారావుకి ఎన్ని అవార్డులు ఇచ్చినా తక్కువేనని ఆయనను మించిన నటుడు సినీ రంగంలో రాలేదని కొనియాడారు. ఎస్వీఆర్ కు భారతరత్న ఇవ్వాలని తాను కూడా ఒక లెటర్ హెడ్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లాలోని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మలకు వినతి పత్రాలు అందిస్తానన్నారు. తనకు సన్మానం చేయాలన్న ఎస్వీఆర్ సభ్యులకు కోరికను ఆయన సున్నితంగా తిరస్కరిస్తూ నన్ను వేల కోట్ల మెజార్టీతో గెలిపించడమే నాకు చేసిన సత్కారమని నియోజకవర్గ ప్రజలకు కావలసిన సమస్యలు పరిష్కరించి తరువాత సత్కరాలు పొందుతానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నరసి సోమేశ్వరరావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మార్నీడి బాబ్జి, ఎస్వీఆర్ సేవా సమితి అధ్యక్షుడు రాము, శివాజీ, ఉమ్మడి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 32 వ వార్డులో పార్కు, కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలి

శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణం, 32 వ వార్డులో పార్కు మరియు కళ్యాణమండపాన్ని ఏర్పాటు చేయాలని దక్షణ నియోజకవర్గ జనసేన నాయకులు, వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు కోరారు. బుధవారం జూన్ 4 ఏసిపి కే.ఝాన్సీ లక్ష్మి 32వ వార్డులో పర్యటించారు. ఈ క్రమంలో వార్డులను పలు ప్రాంతాలలో ఆమె సందర్శించారు. అనంతరం డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ వార్డులో ఎప్పటినుంచో కళ్యాణమండపం ఏర్పాటు చేయాలని ఇక్కడ ప్రజల కల అని అలాగే పార్కు కూడా నిర్మించాలన్నది ప్రజల అభిమతమని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తమ డిమాండ్ల కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినే నాథుడే కరువయ్యాడని వాపోయారు. గత ఐదేళ్ల నుంచి తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం చేస్తున్నట్లు వెల్లడించారు. నేడు ప్రభుత్వం మారిందని కూటమి ప్రభుత్వం వచ్చిందని అభివృద్ధి పనులు జోరుగా సాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల కోనేరు సెక్రెటరీ వెంకటేష్, అల్లిపురం సెక్రటరీలు రాజేష్, ప్రతాప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రజా దర్బార్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం వద్ద బుధవారం ఉదయం నుంచి ప్రజాదర్బార్ నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి వందలాదిగా వచ్చిన ప్రజలు వారి సమస్యలను చెప్పుకుంటూ పరిష్కారం కోసం అభ్యర్థించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను, పోలీస్ అధికారులను రప్పించి వారి సమస్యలు వెంటనే పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటికి వాయిదాలు లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణంలోని మంచినీరు, పారిశుధ్యం, గత ప్రభుత్వం కేటాయించిన కాలనీలో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఇతర శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

గురువారం, 04 జూలై 2024







## మెకానిక్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





★ **నరసాపురం పట్టణంలో మెకానిక్ వేడుకలు**

శతఘ్ని న్యూస్: నరసాపురం, ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా నరసాపురం పట్టణంలో రాజగోపాలస్వామి వారి గుడిలో కృష్ణ టూ వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మెకానిక్ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

★ **మొగల్తూరు పట్టణంలో మెకానిక్ వేడుకలు**

ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా మొగల్తూరు పట్టణంలో శ్రీ బండి ముత్యాలమ్మ మోటార్ సైకిల్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మెకానిక్ వేడుకలలో ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.









## బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని జనసేన వినతి



శతఘ్ని న్యూస్: పీలేరు, ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని పీలేరు డిఎం బండ్ల కుమార్ కి ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కలప రవి మరియు రాజంపేట పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ వినతిపత్రాన్ని అందజేసారు. అన్నమయ్య జిల్లా పీలేరు డిపో నుండి టి.సుండుపల్లి, సానిపాయి మీదుగా రాజంపేట వరకు ఆ రహదారిపై ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అక్కడ పరిసర ప్రాంతాల ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులు సౌకర్యార్థం కోసం ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుటకు పీలేరు డిపో డిఎం బండ్ల కుమార్ దృష్టికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ మీ యొక్క చొరవతో ఆ లైన్ లో బస్సు సర్వీసులను నడిపించాలని వినతిపత్రంలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కలప రవి, పీలేరు మండల ఉపాధ్యక్షుడు గురుమోహన్, మండల కార్యదర్శి రాజేష్, జనసేన నాయకులు సుబ్బయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జక్కంచర్ల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: పెడన, పార్లమెంట్ సభ్యులు బాలశౌరి, శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు పెడన నియోజకవర్గం గూడూరు మండలం జక్కంచర్ల గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నాయకులు కర్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్ళి పెన్షన్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం చెప్పిన మాయ మాటలను పటాపంచలు చేసే విధంగా ప్రజలు మనకు ఇచ్చిన గెలుపుని బాధ్యతగా తీసుకుని మన నాయకులు పెన్షన్ తీసుకుని వెళ్ళి ఇవ్వడంతో వారు చాలా ఆనందం వ్యక్తపరుస్తున్నారు. భవిష్యత్తులో కూడ సూపర్ సిక్స్ లో ఏదైతే మన కూటమి హామి ఇచ్చిందో అవి అన్ని నెరవేర్చేలాగా అలాగే రాష్ట్రాని అభివృద్ధి వైపు నడుపుతూ అందరి సహకారాలతో ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కా టిడిపి-జనసేన-బిజెపి గ్రామ సర్పరాజ్ ఆత్మరి వెంకట రమణ, మత్తి పూర్ణ చంద్రరావు, మత్తి సత్యనారాయణ, వెన్నా వెంకటేశ్వరావు, బావిశెట్టి సుబ్బయ్య, మత్తి సాంబశివరావు, వెన్నా శ్రీనివాస్, ఆత్మూరి బాలాజీ, సూరవరపు వెంకటేశ్వరావు, బావిశెట్టి వెంకట రమణ, ఆతూరి సుబ్బారావు, మత్తి ప్రసాదు, దొండపాటి సురేష్, పరంగి శ్రీనివాసరావు, ఆత్మూరి పోతురాజు, గాజుల ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గం జనసేనా పార్టీ కార్యాలయం..



శతఘ్ని న్యూస్: పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా బుధవారం ఉదయం గోదావరి జలాలను విడుదల చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు గారు,పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు గారు, జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, , ఐటిడిఏ పిఓ ఎం. సూర్యతేజ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు గారు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.



## నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాల బహుకరణ



శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలం, అన్నూరు పంచాయతీ & పాదిరికుప్పం పంచాయతీ, అన్నూరు సచివాలయానికి గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్. విఎం థామస్, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాల బహుకరణ కార్యక్రమంలో పాదిరికుప్పం మరియు అన్నూరు పంచాయతీకి చెందిన తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, కార్వేటినగరం మండల జనసేన అధ్యక్షులు శోభన్ బాబు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు అందించి, స్వీట్లు పంచి పంచాయతీ లలో మంచి పరిపాలన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు దొర్రై రాజురెడ్డి, పంచాయతీ అధ్యక్షులు శేషాద్రి, బూత్ కన్వీనర్ గంగయ్య, నాయకులు జానకిరామ్, యుగంధర్, చిరంజీవి, ప్రభు, శేఖర్, నేతాజీ, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 04 జూలై 2024





## రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, ప్రజాపంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే మాఫియాపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో బాలాజి విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే ఈ దిశగా అస్తవ్యస్తంగా మారిన ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సిద్ధం కావడం హర్షనీయమని వెల్లడించారు.


**★ వైసీపీ పాలనలో రేషన్‌మాఫీయా ఆగడాలు**

గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్‌బియ్యం అక్రమరవాణాకు అడ్డులేకుండా పోయిందని, పేదలకు అందాల్సిన బియ్యాన్ని పంపిణీ చేయకుండానే బొక్కేసారని మండిపడ్డారు. అప్పట్లో అధికారులు కూడా రేషన్‌బియ్యం మాఫియాను కట్టడి చేయలేకపోయారని వెల్లడించారు. దీంతో పాటు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పౌర సరఫరాల శాఖలో అవినీతి తారస్థాయికి చేరిందన్నారు. జిల్లాతో పాటు చిలకలూరిపేటలోనూ రేషన్ మాఫియా అగడాలు పెరిగిపోయాయని వెల్లడించారు. రాయితీపై అందించే నిత్యావసర సరకులను గత వైసీపీ ప్రభుత్వం కుదించుకుంటూ వచ్చిందన్నారు. ఇచ్చేది నాలుగు రకాలే అయినప్పటికీ బియ్యం మినహా మిగతావి అరకొరగానే సరఫరా చేసిందని వెల్లడించారు. మధ్యలో కొన్ని నెలలు కందిపప్పు పంపిణీ పూర్తిగా మానేశారని, తర్వాత గోధుమ పిండి సరఫరా కూడా లేకుండా పోయిందని, పంచదార కూడా కొంతమందికే అందేదని గుర్తు చేశారు. ఇంటింటికీ రేషన్ పేరుతో ఎండీయూ వాహనాలను తీసుకొచ్చినప్పటికీ లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పలేదన్నారు. ప్రతినెలా 1 నుంచి 17వ తేదీ వరకు వీటిద్వారా సరకులు పంపిణీ చేసినప్పటికీ సమయానికి అందుబాటులో లేని లబ్ధిదారులకు సరకులు అందేవికావని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లిపోవడంతో సరకులు తీసుకోలేకపోయేవారని పేర్కొన్నారు. ఇంటింటికీ పంపిణీ అని చెప్పినప్పటికీ వీధి చివరిలో రోడ్డుపై వాహనం ఆపి పంపిణీ చేయడంతో అక్కడ వరుసలో నిలబడి సరకులు తీసుకోవాల్సిన పరిస్థితి కొనసాగిందన్నారు. మరోపక్క బియ్యం పెద్ద మొత్తంలో పక్కదారి పట్టి నల్లబజార్లకు తరలిపోయేదన్నారు.

**★ ప్రక్షాళన దిశగా పంపిణీ వ్యవస్థ**

అయిదేళ్ల వైసీపీ పాలనలో భ్రష్టుపట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థను గాడినపెట్టే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ప్రతినెలా పేదలకు అందించే రేషన్ సరకుల్లో అవకతవకలు, అక్రమాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయనుందన్నారు. ఇప్పటికే తూకాల్లో తేడాలు గుర్తించి సరఫరా నిలిపివేయించి తనిఖీలకు ఆదేశించారని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థలో అవినీతి జరిగితే అంతకమించిన దౌర్భాగ్యం ఉండదన్నారు. ప్రభుత్వం మాత్రమే పారదర్శకంగా ఉంటే సరిపోదని వ్యవస్థను నడిపే రేషన్‌డీలర్‌లు కూడా నిజాయితీగా ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించాలని వెల్లడించారు. కొత్త ప్రభుత్వంలో ప్రజాపంపిణీ వ్యవస్థ పూర్తిగా గాడిన పడుతుందని, అన్ని సరకులు ప్రతినెలా సక్రమంగా అందుతాయని బాలాజి ఆశాభావం వ్యక్తం చేశారు.

## కల్లబొల్లి మాటలు మాట్లాడడం మానుకోండి బొబ్బేపల్లి సురేష్ నాయుడు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరులో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత మొట్టమొదట దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో ఒకే రోజు గడపగడపకే పెన్షన్లు పంపిణీ చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా వెళ్లి పెన్షన్ ఇవ్వడం ఒక చారిత్రాత్మకమైనది. అయితే మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి సర్వేపల్లి ప్రజలు బుద్ధి చెప్పినా మీరు మాట్లాడుతుండడం హాస్యాస్పదంగా ఉంది. కోట్ల రూపాయల అవినీతి, దోపిడీ చేసి, అన్యాయంగా అక్రమ కేసులు పెట్టించి ఐదు సంవత్సరాలపాటు సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఏ విధంగా కూడా అభివృద్ధి చేయకపోగా నేడు మీడియా ముందుకు వచ్చి జగన్ మోహన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి వాలంటీర్లు పెన్షన్ పంపిణీ చేయడం చరిత్ర అని అబద్ధాలు చెప్పుకోవడం మీకే చెల్లింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనాల్లోకి రావాలంటే పర్దాలు కట్టుకొని పోలీస్ బందోబస్తు రావాల్సింది తప్ప స్వచ్ఛందంగా ప్రజలకు వచ్చిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదు. ఒక్క రూపాయి సహాయం చేసి వంద రూపాయల ఆర్భాటాలు అడ్వర్టైజ్మెంట్లు చేసుకున్న ఘనత వైసిపి. ఎన్డీఏ కూటమి లో భాగంగా మాట నిలబెట్టుకొని ఒకేసారి ఎన్నికలకు ముందు మూడు వేల పెన్షన్ రూ.4000 చేస్తామని చెప్పి కూటమి గెలవంగానే జులై ఒకటో తారీకు ఒకేరోజు వాలంటీర్లు లేకుండానే పంపిణీ చేసిన చరిత్ర ఎన్డీఏ కోటమిది కాబట్టి వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఇకనైనా సిగ్గు తెచ్చుకోండి. రాష్ట్ర ప్రజలు మీకు ఇచ్చిన తీర్పు చూస్తే ఇప్పుడు కన్నా మీకు అర్థం అవ్వాలి. రెండు లక్షల 50వేల మందిని అన్యాయంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా డిగ్రీలు చేసి బీటెక్నిక్ చేసి ఇంజనీరింగ్ చేసిన వాళ్లందర్నీ కూడా ఐదువేల రూపాయలు జీతానికి ముడిపెట్టి వాళ్ళ జీవితాల్ని సర్వనాశనం చేశారు. ఐదు సంవత్సరాలు వాళ్ళ జీవితాలు వెనకబడిపోయే విధంగా చేసిన ఘనత వైసిపి పార్టీది కాదా అయ్యా కాకాని గోవర్దన్ రెడ్డి, నీ కల్లబొల్లి మాటలు ఆపు నీ సోది ఎవరు సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు వినే పరిస్థితిలో లేరు మీ నాయకుడు గెలిచిన తర్వాత ఏ రోజు కూడా ప్రజల్లోకి వచ్చింది లేదు ప్రజా సమస్యలు తెలుసుకుంది లేదు తాడేపల్లి పాలసీని వదిలితే ఎలాగా తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుంటే రాష్ట్రంలో ఏ ఏ శాఖల్లో ఎన్ని కోట్ల నిధులు దోచుకోవచ్చు, దాచుకోవచ్చని ఆలోచనతో ఉండి ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి యువత భవిష్యత్తును సర్వనాశనం చేసి రాష్ట్రానికి ఎక్కడ కూడా కంపెనీలు రాకుండా చేసి కాలం వెళ్లబుచ్చి నవరత్నాలు ఆణిముత్యాలు అని చెప్పి కల్లబొల్లి మాటలు చెప్తే రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేశారు. ఇంకెప్పుడు కూడా మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడకండి మీరు ఏదైనా చేసి ఉంటే చెప్పండి దాని గురించి ఆలోచిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, అక్బర్, మస్తాన్ , సుమన్, కిరణ్ , కిషోర్, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నాంది పలుకుతున్న కూటమి ప్రభుత్వం



శతఘ్ని న్యూస్: రాజంలేట, వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర దివాలా తీసింది అని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. ఉప్పరపల్లి గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాలు అంటూ గ్రామ గ్రామాన మీ రత్నాలు అందజేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, మీ ప్రభుత్వంలో సిద్ధవటం మండలంలో ఏ గ్రామంలో అయినా ప్రజా అవసరాల నిత్య సిసి రోడ్లు వేసిన దాఖలాలు లేవని, అభివృద్ధి ఏమాత్రం జరగలేదని, మా ప్రభుత్వంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వాలంటరీ వ్యవస్థ లేకుండా సచివాలయ ఉద్యోగస్తుల చేత పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతి రాజధాని కోసం గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొంతమంది మా డిప్యూటీ సీఎం పై అనుచిత వాక్యాలు చేశారని ఇప్పుడు వాళ్ళందరూ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

## ఎస్వీ రంగారావుకు నివాళులర్పించిన తిరుపతి అనూష సురేష్

శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ, నటసార్వభౌమ స్వర్గీయ ఎస్వీ రంగారావు జయంతి సందర్భంగా నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష సురేష్. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ సినిమా, నాటక రంగంలో ఎలాంటి పాత్ర చేయాలన్న సింగల్ టేక్ లో చేయగల మహా నాయకుడు స్వర్గీయ ఎస్వీ రంగారావు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి జయంతి వేడుకల్లో నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసి రామ్మోహన్, ఆదిత్య రెడ్డి, గణేష్, మణికంఠ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 04 జూలై 2024





## జిల్లా ఫారెస్ట్ కార్యాలయానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాల బహుకరణ



శతఘ్ని న్యూస్: నెల్లూరు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయంలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కూడా ఉంచవలసిందిగా గుర్తు చేస్తూ ఫారెస్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ అనుమతితో ఫారెస్ట్ ఆఫీసు నందు చిత్రపటాలని ఉంచడం జరిగింది.తమ రేంజ్ లో ఏదైనా అవినీతి జరిగితే దృష్టికి తీసుకురావాల్సిందిగా అధికారులు తెలిపారు. జనసైనికుల కోరిక మన్నించి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కార్యాలయంలో పెట్టిన అధికారులకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అటవీశాఖ అభివృద్ధి పథంలో నడవాలని జనసైనికులైన బ్రాహ్మణ యువకులచే ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు నగర కార్యదర్శి మహేష్ శర్మ, వినయ్, మనోజ్, సూర్య, దుర్గ, సురేష్ ప్రశాంత్ గౌడ్ హేమచంద్ర యాదవ్ మౌనిష్, వర, ఇషాక్, బన్నీ, చిన్నరాజా, శీను వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యల వినతి



శతఘ్ని న్యూస్: పాలకొండ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గెస్ట్ ఫ్యాకల్టీ తమ యొక్క సమస్యలను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ద్వారా జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రికి చేరేవేసే విధంగా తమ సమస్యలను వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో ముఖ్యఉదేశ్యం తాము సుమారుగా 20 సంవత్సరాలుగా ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మరియు రెగ్యులర్ వారితో సమానంగా పనిచేస్తున్నాము, ఈ రకంగా పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ కు ఏ రకమైన ఉద్యోగ భద్రత కానీ సరైన జీతభత్యాలు కానీ లేవని విన్నవించడం జరిగింది. మరియు పూర్తి సమాచారాన్ని వినతిపత్రం ద్వారా సమర్పించడం జరిగినది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎంకి తెలియజేయమని కోరగా ఆయన సమాచారాన్ని డిప్యూటీ సీఎంకి తెలియజేయగా డిప్యూటీ సీఎం మమ్మల్ని కలవడానికి త్వరగా అవకాశము కల్పిస్తామని జిల్లా అధ్యక్షుల ద్వారా తెలియజేసారు. కావున గెస్ట్ ఫ్యాకల్టీ మిత్రుల తరపున డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ జిల్లా అధ్యక్షులు దృష్టికి మా సమస్యను తీసుకెళ్లాడానికి సహకరించిన జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## సచివాలయాలలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఫొటోల ఏర్పాటు



శతఘ్ని న్యూస్: కడప నగరం, శంకరాపురం 7వ డివిజన్ లోని 1, 2 సచివాలయం నందు తుంగ రమణయ్య, గొంటుముక్కల చిన్నబాబు, అండ్లూరి రాజగోపాల్ రెడ్డి, ట్రాన్స్‌ఫార్మర్ శ్రీనివాసులు అద్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలను ఆవిష్కరించి మిఠాయి పంచడమైనది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్డిఎ కూటమి గెలిచిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలలో పింఛన్లను ఇంటివద్దకే ప్రభుత్వంతో తెచ్చి ఇచ్చిన ఘనత మా నాయుకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్ రెడ్డి, బోనం సిలాస్, వంశి యాదవ్, తుంగ కిరణ్, తుంగ మధు, ప్రసిద్దేశ్వర్ బాబు, మొబైల్ బాషా, శివన్న, తుంగ సుబ్బారాయుడు, తుంగ కొండయ్య, అనమల శివకుమార్, తోట సుమన్, గంగరాజు, రెడ్డిపల్లె మహేష్ బాబు, తుంగ శ్రీను, మజ్జరి రఘు, గాజుల ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులతో సమీక్ష

శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎండీఏ కూటమి జనసేన స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్క చెల్లెమ్మలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల్లో అవినీతి జరిగిందని, పట్టా భూములు కొనుగోలు చేసి పాలకులు లక్షల దోచుకున్నారని అలాగే తోటపల్లి ప్రధాన ఎడమ కాలువ ఆధునీకరణ పనుల్లో న్యాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు నిధులు కూడా దోచుకున్నారని దోచుకున్నారని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపైన అలుపెరుగనిపోరాటం చేస్తున్న ప్రజా నాయుకులుగా ఎమ్మెల్యే పనితీరు చాలా మంచిగా ఉందని స్థానిక ప్రజాభిప్రాయం.



## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం




శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ, వీరఘట్టం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా పాలకొండ నియోజకవర్గ ఎన్.డి.ఏ కూటమి శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ హాజరవడం జరిగింది.

## ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ కావాలి: తిరుపతి అనూష





శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ, ప్లాస్టిక్ రహిత దినోత్సవం సందర్భంగా తిరుపతి అనూష ఒక ప్రకటనలో ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. విజయవాడ పోలీస్ అధికారులకి జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో తొమ్మిది నెలల క్రితం మిస్ అయిన మహిళలని పవన్ కళ్యాణ్ చొరవతో విజయవాడ నగర పోలీసులు 48 గంటల్లో బాలికని కనుగొనటం హర్షించదగిన విషయం పోలీసులని రాజకీయంగా అడ్డుకోకుండా ఉంటే వాళ్ల విధి వాళ్లు నిర్వహిస్తారని తెలియజేశారు. ఇకపోతే పశ్చిమ నియోజకవర్గం వైస్సార్ సీపీ పార్టీలో ఉద్యోగంలో జాయిన్ అయిన పోతిన వెంకట మహేష్ రోజూ అదేపనిగా కూటమి నాయకుల పైన అవాస్తవాలు మాట్లాడుతున్నారు శ్రీరాంప్రసాద్ హత్య విషయమై ఒకడు దారిన పోయే ఎవడో పార్టీ ఆఫీసులోకి వచ్చి ఫోటోలు దిగితే, లేకపోతే సెల్ఫీలు దిగితే అదే పెద్ద తప్పుగా పరిగణించే పోతిన వెంకట మహేష్ మీ పార్టీలో ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి గురించి మాట్లాడరే, మీ అధినాయకుడు బాబాయిని చంపేసిన వ్యక్తిని మీ పార్టీలో ఎంపీగా ఎందుకు కొనసాగిస్తున్నారు వాటి గురించి మాట్లాడండి. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది ఆడపిల్లలు అదృశ్యం అయిపోయారో దాని గురించి మాట్లాడండి. ఒకటో తారీఖున పెన్షన్లు అనేక ప్రభుత్వాలు ఇచ్చాయని విషయాన్ని గుర్తుంచుకోండి. కానీ మీ ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాల్లో ఒక్కసారి అన్న గవర్నమెంట్ ఉద్యోగస్తులకి ఫస్ట్ తారీకున జీతం ఇచ్చారా దీని గురించి చెప్పండి. వీటి గురించి రోజు ప్రెస్ మీట్ పెట్టవలసిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నాగకృష్ణ, ఆదిత్య రెడ్డి, దాసి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 04 జూలై 2024




## పుష్కర, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు విడుదల



★ **నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా సాగునీరు విడుదల**

★ **పురుషోత్తపట్నంలో సాగునీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ ప్రశాంతి**

శతఘ్ని న్యూస్: రాజనగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. అన్నదాతల కళ్ళల్లో ఆనందం కోసం పరితపిస్తున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, నిర్వహణ, మరమ్మతులు, అవసరమైన నిధులు, పెండింగ్ బిల్లులు ఇలా అనేక అంశాలపై సమగ్రంగా ఒక ఫైలు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో బుధవారం పురుషోత్తపట్నంలోని పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు సాగునీటిని మంత్రి నిమ్మల రామానాయుడు చేతులమీదుగా విడుదల చేశారు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులు సక్రమంగా సాగునీరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ మరమ్మతులకు పెండింగ్ బిల్లులకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే బలరామకృష్ణ తెలిపారు. దీంట్లో భాగంగానే శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, బుధవారం రైతులకు సాగునీరు విడుదల చేయడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటనగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## తోట వెంకటచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు విడుదల



శతఘ్ని న్యూస్: రాజనగరం నియోజకవర్గంలో వ్యవసాయాన్ని పండగ చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. అన్నదాతల కళ్ళల్లో ఆనందం కోసం పరితపిస్తున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, నిర్వహణ, మరమ్మతులు, అవసరమైన నిధులు, పెండింగ్ బిల్లులు ఇలా అనేక అంశాలపై సమగ్రంగా ఒక ఫైలు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో బుధవారం తోట వెంకటచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు సాగునీటిని మంత్రి నిమ్మల రామానాయుడు చేతులమీదుగా విడుదల చేశారు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులు సక్రమంగా సాగునీరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ మరమ్మతులకు పెండింగ్ బిల్లులకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే బలరామకృష్ణ తెలిపారు. దీంట్లో భాగంగానే శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, బుధవారం రైతులకు సాగునీరు విడుదల చేయడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటనగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన అధికార ప్రతినిధి కీర్తన



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన అధినేత మరియు ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని రాజంపేట డిఎంకి వినతి



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాజంపేట డిపో నుండి సానిపాయి, టి. సుండుపల్లి మీదుగా పీలేరు వరకు ఆ రహదారిపై ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అక్కడ పరిసర ప్రాంతాల ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులు సౌకర్యార్థం కోసం ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుటకు రాజంపేట డిపో డి ఎం రమణయ్య దృష్టికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ మీ యొక్క చొరవతో ఆ లైన్ లో బస్సు సర్వీసులను నడిపించాలని వినతిపత్రంలో క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం లీగల్ సెల్ అధ్యక్షుడు లాక్షిణరాయన రాయచోటి ఆర్టీసీ ఆర్.ఎం రాముతో ఫోన్ ద్వారా సంప్రదించి రాజంపేట నుండి అమరావతికి కొత్తగా సర్వీసులు ఏర్పాటు చేయాలని అలాగే భవిష్యత్తులో ఒక స్లీపర్ బస్సు కూడా నడిపించాలని కోరగా ఆయన పాజిటివ్ గా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడపజిల్లా జనసేన లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు తెలుగుదేశం సీనియర్ నాయకుడు గింతంజాలి రమణ మాజీ టీడీపీ అధ్యక్షుడు టి. సంజీవరావు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండా శ్రీనివాసులు జనసేన యువనేత అబ్బిగారి గోపాల్ యస్ ఈ సెల్ నాయకుడు మంద శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 04 జూలై 2024






## భారత న్యాయ వ్యవస్థలో క్రొత్త అధ్యాయం

శతఘ్ని న్యూస్: పొదిలి, బిట్స్ కాలేజీలో భారతీయ న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం మీద అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కాలేజీ ఎండి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మీ పాల్గొని ప్రసంగిస్తూ... ప్రస్తుతం బ్రిటిష్ వలస పాలన నుండి ఇప్పటి వరకు కొనసాగుతున్న న్యాయ చట్టాలు కనుమరుగైనవని, దేశీయ పేర్లతో 01 – 07 – 2024 ఆదివారం అర్ధరాత్రి (తెల్లవారితే సోమవారం) నుండి క్రొత్తగా మన దేశంలో "మూడు" కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. స్వాతంత్ర్యము వచ్చి దాదాపు 70 ఏళ్ల తర్వాత క్రొత్తగా దేశీయ న్యాయ చట్టాలు వచ్చాయన్నారు. ఇప్పటి నుంచి ప్రస్తుతం బ్రిటిష్ కాలంనాటి నుండి అమలు అవుతున్న చట్టాలు కాలగర్భంలో కలిసిపోయినాయన్నారు. గత ఎడాది పార్లమెంట్ ఆమోదం పొందిన 1. ఐపిసి స్ధానంలో బిఎన్ఎస్, 2. సి.ఆర్.పి.సి స్థానంలో బిఎన్ఎస్ఎస్, 3. ఐఈఏ స్థానంలో బిఎస్ఎ మార్పులతో ఈ మూడు క్రొత్త చట్టాలు 2024 జూన్ 30 ఆదివారం అర్ధరాత్రి తెల్లవారితే 2024 జూలై 1 సోమవారం నాటి నుండి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టం అమల్లోనికి వచ్చిన తరువాత మొట్టమొదటి తొలి కేసు ఢిల్లీ పోలీస్ స్టేషన్లో సెక్షన్ 285 క్రింద తొలి కేసు నమోదయిందన్నారు. తెలంగాణాలో హైదరాబాదులో చార్మినార్ దగ్గర ఒక కేసు నమోదయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మార్కాపురంలో వేములకోట గ్రామంలో 103 క్లాస్ 1 కింద హత్య కేసుగా నమోదయి ఏపీలో తొలి కేసుగా రికార్డుకి ఎక్కటం గమనార్హం అన్నారు. అమలులోకి వచ్చిన మూడు క్రొత్త చట్టాలపై మాట్లాడుతూ...

బిఎన్ఎస్ – భారతీయ న్యాయ సంహిత న్యాయ చట్ట ప్రకారము క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా తీర్పు వెలువడి తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు చార్జ్ షీటు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలు ఉగ్ర చర్యలపై కొత్త చట్టాల స్పష్టత ఇచ్చారన్నారు, ఇంకా ఈ చట్టం ప్రకారం "రాజద్రోహం" అనే పదము తొలగింపుచేశారు. ఎవరైనా చిన్నారులపై సామూహిక అత్యాచారాలు పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష విధింపు, కొంతమంది పెళ్లి చేసుకుంటాను అని మోసం చేయడం, చిన్నారులపై ముఖాలపై యాసిడ్ తదితర దాడులు, చిన్నారులపై సామూహిక అత్యాచారం, పెళ్లి చేసుకుంటాను అని తప్పుడు వాగ్దానాలు చేసి శారీరక సంబంధాలు పెట్టుకుని మహిళను వదిలివేయటం ఇలాంటి నేరాలకు కొత్త కేసులు నిబంధనలు కొత్త చట్టంలో కఠినతరం చేశారని ఆమె తెలియజేశారు. భారతీయ శిక్షాస్మృతి ప్రకారము ఐపీసీ లో 511 సెక్షన్స్ ఉంటే... బిఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహితలో) లో 358కి కుదింపు చేశారు. ఒక సెక్షన్ కిందకు ఐపీసీలో 6 నుండి 52 సెక్షన్స్ మధ్య ఉన్న పలు నిర్వచనాలు ఒకే సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్స్ ఇప్పటికే రద్దు చేశారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలు శిక్షలకు ప్రాధాన్యమిస్తే నేడు కేంద్ర ప్రభుత్వము న్యాయానికి పెద్ద పీఠం వేశారు అని శ్రీమతి విజయలక్ష్మి పేర్కొన్నారు. సెక్రటరీ & కరెస్పాండంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ... బ్రిటీష్ వారు ఆనాటి చట్టాలతో 1908 సంవత్సరంలో స్వాతంత్ర్య సమరయోధుడు అతివాద కాంగ్రెస్ నాయకుడు బాలగంగాధర తిలక్ పై రాజద్రోహం కేసు నమోదు చేసి మాండలే జైలుకు పంపించారని, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2022 సంవత్సరంలోలో అప్పటి ప్రభుత్వము మాజీ ఎంపి రఘురామ కృష్ణంరాజుపై దేశ ద్రోహం కేసు నమోదుచేసి చట్టాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ఇలాంటి బ్రిటిష్ పాత చట్టాలు అడ్డుపెట్టుకొని ప్రభుత్వాలు ప్రతి పక్ష నాయకులపై కేసులు పెట్టి దూర్వినియోగం చేసినఅనేక సంఘటనలు ఉదహరించారు. కేంద్రం ఈ మూడు దేశీయ చట్టాలు తెచ్చి అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. బిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.నారపుశెట్టి నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిఈడి కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అధ్యాపాకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పి.హరిప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపిన చిల్లపల్లి

శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఎన్.డీ.ఏ కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ ని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు బుధవార జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## సమస్యల పరిష్కార వేదికగా చిల్లపల్లి కార్యాలయం

శతఘ్ని న్యూస్: మంగళగిరి, గత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడ్డ ప్రజల కోసం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు వారి కార్యాలయంలో అర్జీలను స్వీకరిస్తున్నారు. చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రతి ఒక్కరి వినతులను స్వీకరించి వారికి భరోసా ఇస్తున్నారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు ఆ అర్జీలను అందజేస్తున్నారు. వారి సమస్యల పరిష్కరానికి కృషిచేస్తానని చిల్లపల్లి శ్రీనివాసరావు ప్రజలకు భరోసా ఇస్తున్నారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## వారాహి నవరాత్రి పూజామహోత్సవాలు

శతఘ్ని న్యూస్: అమలాపురం, వారాహి నవరాత్రి పూజామహోత్సవాలు పురస్కరించుకుని స్థానిక విద్యుత్తునగర్లో గల శ్రీ ఆదిశేష నిలయమునందు బుధవారం లింగోలు అన్నవరం (పండు) వారాహి అమ్మవారి ధ్వజం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్దీశపు చిన్నా, పితాని శ్రీనివాస్, పరసా ఈశ్వరరావు (బుజ్జి) తూము దొరబాబు, అక్షయపాత్ర సభ్యులు పాల్గొన్నారు. కాగా గురువారం ఉదయం లఘు సర్వతోభద్రవేదికపై ముప్పెముగ్గురు మర్మ దేవతల ఆవాహన, శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అఖండ హోమం ప్రారంభమై 16 వతేదీ ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు మహాపూర్ణాహుతి నిర్వహిస్తామని సలాది సాయిరాం తెలిపారు.





శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 04 జూలై 2024




# ఆస్ట్రేలియా జనసేన – సిడ్నీలో జనసేన విజయోత్సవ సంబరాలు




శతఘ్ని న్యూస్: ఆస్ట్రేలియా జనసేన ఆధ్వర్యంలో ఘనంగా జనసేన విజయోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన పోటీచేసిన అన్ని స్థానాలలోను గెలిచిన సందర్భంగా ఆస్ట్రేలియా దేశంలో, సిడ్నీలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పోటీ చేసిన 21 ఎమ్మెల్యే స్థానాలలోను మరియు 2 ఎంపి స్థానాలలోను గెలిచి 100 పర్సెంట్ స్ట్రైక్ రేటుతో చరిత్ర పుటల్లో నిలిచిపోయే విజయాన్ని కైవసం చేసుకున్నందుకు ఆస్ట్రేలియా జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయోత్సవ వేడుకకు ఆస్ట్రేలియా నలుమూలల నుండి సిడ్నీ నగరానికి జనసేన నాయకులు ఈ వేడుకకు హాజరవడం జరిగింది. సిడ్నీలో జరిగిన ఈ విజయోత్సవ వేడుకను జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళల మధ్య కేకును కట్ చేసి విజయోత్సాహాన్ని అందరూ పంచుకున్నారు.

ఆస్ట్రేలియాలో ఉన్న తెలుగు జనసైనికుల పిల్లలు ఆటపాటలతో అందరినీ అలరించారు, ఒక యంగ్ కపుల్స్ డ్యాన్సులతో చిరంజీవి పాటలు, పవన్ కళ్యాణ్ పాటలతో స్టేజి దద్దరిలేలాగా, అదిరిపోయేలాగా, ఊగిపోయేలాగా, ఉత్సాహంగా డాన్సులు వేసి అందరి చేత ఈలలు కేకలతో మంచి కనువిందు చేశారు. కార్యక్రమంలో జనసేన పాటలు, జనసేన అధినేత స్పీచ్ లను ప్లే చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు వీడియో మెసేజ్ ద్వారా తమ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ పది సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్క జనసైనికుడు వీర మహిళలు కష్టపడిన కష్టాన్ని చేసిన సేవల్ని గుర్తించి ఒక అమూల్యమైన మెమొంటోతో సత్కరించుకున్నారు. గాజు గ్లాసు బహుమతిగా వచ్చిన ప్రతి ఒక్క జనసైనికుడికి వీర మహిళలకి ఈ విజయోత్సవ సభ గుర్తుగా ఒక గాజు గ్లాసు బహుమతిగా ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడెపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ జూమ్ కాల్ ద్వారా హాజరయ్యి తమ అమూల్యమైన సందేశాన్నివ్వడం జరిగింది. తమలో ఉత్సహాన్ని నింపిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఈ సందర్భంగా జనసేన నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు ఆస్ట్రేలియా జనసేన తరఫున ధన్యవాదాలు తెలిపారు.




ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ జూమ్ కాల్ ద్వారా తమ సమూల్యమైన సందేశాన్ని జనసైనికులకు వీర మహిళలకు అందజేసి అందరినీ ఉత్సాహపరిచారు అందుకుగాను తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గారికి ఆస్ట్రేలియా జనసేన తరఫున అందరూ ధన్యవాదాలు తెలిపారు.

ఆస్ట్రేలియా జనసేన కన్వీనర్లలో ఒకరైన శశిధర్ కొలికొండ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇండియా నుంచి జూమ్ కాల్ లో జనసైనికులను వీర మహిళలను ఉత్తేజపరిచే విధంగా ఉత్సాహపరిచే విధంగా సందేశాన్ని ఇచ్చి మాట్లాడటం జరిగింది.

రాబోయే రోజుల్లో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 100% ప్రజాసేవ చేసి, జనసేన పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని జనసైనికుల్లో ఉత్తేజం నింపారు. ఇదే ఇన్స్పిరేషన్ తో మరింత కష్టపడి పనిచేస్తామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి మరియు జనసేన అధినేతను పిఠాపురంలో గెలిపించిన పిఠాపురం ప్రజలకు మరియొకసారి ధన్యవాదాలు తెలిపారు.

జనసైనికుడి & వీర మహిళల స్థాయిని పెంచి, తమకంటూ ఒక ఉన్నత స్థానాన్ని ఇచ్చి, గెలుపుకి ఒక రాజమార్గము వేసి, ఎలా కష్టపడాలో, ఎలాంటి భావాలు కలిగి ఉండాలో ఆదర్శవంతంగా యువతకి చూపించి అదే మార్గంలో నడిచి విజయకేతనం ఎగురవేసి చరిత్రపుటల్ని రాజకీయ విశ్లేషకుల ఊహకు అందని విజయకేతనాన్ని ఎగరవేసి రాబోయే తరాల వాళ్ళకి ఒక రోల్ మోడల్ గా నిలిచిన జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ గారికి ఈ విజయోత్సవ సభ ద్వారా జనసేన ఆస్ట్రేలియా తరఫున శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలిపారు.

యాంకర్లు అర్చన మరియు శాంతి, వాలంటీర్లు మరియు ప్రదర్శకులు లేకుండా మా కార్యక్రమాలు ఇంత విజయవంతం అయ్యేవి కావు వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

చివరిగా ఆస్ట్రేలియా జనసేనను ఇప్పటిదాకా ముందుండి నడిపించిన రవి మిరియాలని మేనేజ్మెంట్ వారు శాలువాతో సత్కరించుకున్నారు.

ఈ విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న సభకు విచ్చేసిన జన సైనికులకు వీర మహిళలకు జనసేన నాయకులకు ఎన్నారై టిడిపి కార్యకర్తలకు టిడిపి నాయకులకు మరియు బిజెపి నాయకులకు బిజెపి కార్యకర్తలకు జనసేన ఆస్ట్రేలియా తరఫున ధన్యవాదాలు తెలిపారు.

జనసేన 2024వ సంవత్సర విక్టరీ సెలబ్రేషన్స్ లో పాల్గొని విజయవంతం చేసిన జనసైనికులకు & వీర మహిళలకు జనసేన ఆస్ట్రేలియా తరఫున మేనేజ్మెంట్ వారు రవి మిరియాల, రాజేష్ మల్ల, గాజుల మురహరి నాయుడు, కిషోర్ రంగా, పవన్ వజుల, జగదీష్ హరిదాస్ ధన్యవాదాలు తెలిపారు.

జనసేనకు వెన్నుదన్నుగా నిలుస్తున్న సితార బిర్యానీ పాయింట్, నీవి హోమ్స్, సనత్ సర్వీసెస్, ఆర్వెన్సిస్, మేన్ విజన్, అమ్మ పిండి వంటలు, స్వాగత్ బిర్యానీ హౌస్, రాజా ఎలమంచి టాక్స్ కన్సల్టెంట్ , వారాహి మేంగోస్, వెంకట కండిపూడి టాక్స్ కన్సల్టెంట్, ఏ1ఎఫ్ సర్వీసెస్, కవని, ఎన్రిచ్ ఐటి, ప్రోగ్రెస్ ఐటి వంటి స్పాన్సర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

